


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబర్ 23, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## విజేతలెవరో?

### నేడే మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

ముంబై/రాంచీ: మహారాష్ట్ర, జార్ఖండ్ లో హెూ రాహెూరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమరంలో విజేతలెవరో నేడు తేలిపోనుంది. రెండు రాష్ట్రాల్లో శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. అలాగే 13 రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానా ల్లోనూ ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నారు. నాందేడ్ లోక్‌సభ స్థానంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్‌లో లోక్‌సభ స్థానానికి సైతం ఉప ఎన్నిక నిర్వహించిన సంగతి తెలిసిందే.



2లో



2లో

ఇందిర పంచిన భూములను అమ్ముకున్న బీఆర్ఎస్ సర్కార్

మేడిగడ్డ కూలినట్టే బీఆర్ఎస్ సర్కార్ కూలిపోయింది

మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి

## ధరణితో రైతులకు అన్యాయం

యాదగిరిగుట్ట: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో నిజమైన రైతులకు అన్యాయం చేసిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిన భూములను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందని ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, ఆలేరు

- మిగతా 2వ పేజీలో



## దమ్ముంటే కబ్జా నిరూపించు..: హరీశ్‌రావు

సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్

కబ్జాల చరిత్ర రేవంత్ కుటుంబీకులదే

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలమని ధ్వజం



## అదానీతో ఒక్క డీల్‌లోనే 1,750 కోట్లు

ఐదేళ్లలో జగన్‌కు ఇంకెంత లంచం ముట్టిందో?

రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్‌లా రాసిచ్చారు

ఇది రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి అవమానం

కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలి: షర్మిల

## మత్స్యశాఖకు ఇన్‌లాండ్ స్టేట్ అవార్డు




హైదరాబాద్, నవంబరు 22 : చేపల పెంపకంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను తెలంగాణ రాష్ట్రానికి 2024 సంవత్సరానికి గాను ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ పురస్కారం(బెస్ట్ ఇన్‌లాండ్ ఫిషరీస్ స్టేట్) లభించింది. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా నవంబరు 21న కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖమంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, మత్స్యశాఖ డైరెక్టర్ ప్రియాంక ఆల ఢిల్లీలో దీనిని అందుకున్నారు. ఈ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం మత్స్యశాఖ ఉన్నతాధికారులు అందించారు. ఈ ఏడాదిలో మత్స్యశాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్లే పురస్కారం దక్కిందని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు, 4,13,120 మంది సభ్యులు ఉన్నారని, 2023 డిసెంబరు నుంచి 225 కొత్త సంఘాలు ఏర్పాటుచేసి, 8,069 మంది కొత్త సభ్యులను చేర్చి బలోపేతం చేసినట్లు సబ్యసాచి ఘోష్ వివరించారు. ఈ ఏడాది 4.56 లక్షల టన్నుల చేపల ఉత్పత్తితో రూ. 7,059 కోట్ల ఆదాయాన్ని గడించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్యశాఖ కీలక పాత్ర పోషించినట్లు ఘోష్ వివరించారు.

## ఖర్గే, రాహుల్‌కు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

ఢిల్లీ: తనపై నిరాధార ఆరోపణలు చేసినందుకుగాను కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సుప్రియా శ్రీనాట్‌లకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. క్షమాపణలు చెప్పాలని, లేకుంటే



# అదానీ.. నేరం రుజువైతే అమెరికాలో పాతికేళ్ల జైలు శిక్ష

లంచం ఇచ్చినందుకు ఐదేళ్లు..
మోసం కింద 20 ఏళ్ల వరకు..

అమెరికా-భారత్ మధ్య
నేరగాళ్ల అప్పగింత ఒప్పందం

దీని ప్రకారం అదానీని
అప్పగించాలని అమెరికా కోరే చాన్స్

క్యాపిటల్ మార్కెట్ అక్రమాలపై
కఠినంగా ఆ దేశ చట్టాలు

అడిగితే అప్పగించక తప్పదు..
ఇండో అమెరికన్ లాయర్ రవిబాత్రా

అప్పీలుకు అదానీకి అవకాశం..
ఒప్పందాలు, జరిమానా

చెల్లింపుల ద్వారా రాజీకి
అనుమతిస్తున్న అమెరికా చట్టాలు

ఇది సుదీర్ఘ ప్రక్రియ అంటున్న
న్యాయ నిపుణులు



న్యూయార్క్, నవంబరు 22: లంచాలు, మోసం అభియోగాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూపు అధినేత గౌతమ్ అదానీని అప్పగించాలని అమెరికా కోరుతుందా? ఆయన అరెస్టు తప్పదా? నేరం రుజువైతే ఎన్నేళ్లు జైలు శిక్ష పడుతుంది? ఇలా ఎన్నెన్నో ప్రశ్నలు! సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకునేందుకు రాష్ట్రాలకు అదానీ గ్రూప్ రూ.2029 కోట్ల లంచాలు వెదజల్లిందని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయ విభాగం, ఎఫ్‌బీఐ నిర్ధారించిన సంగతి తెలిసిందే. దీనిపై న్యూయార్క్ కోర్టులో అభియోగాలు కూడా నమోదయ్యాయి. ఆయనపై కోర్టు అరెస్టు వారెంటు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అదానీని తమకు అప్పగించాలని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయని భారతీయ అమెరికన్ న్యాయవాది రవి బాత్రా వెల్లడించారు. అమెరికాలో అదానీ సహా 8 మంది ఎదుర్కొంటున్న ఈ కేసు మరింత తీవ్రతరం కావచ్చని అభిప్రాయపడ్డారు. నేరగాళ్ల అప్పగింత ఒప్పందం కింద నిందితులను తమకు అప్పగించాల్సిందిగా కూడా అడగవచ్చని గురువారం ఓ వార్తాసంస్థకు చెప్పారు. 'భారత్‌లాగే అమెరికాతో ఈ ద్వైపాక్షిక ఒప్పందం ఉన్న దేశాలు.. అమెరికా అడిగిన వ్యక్తులను తప్పనిసరిగా అప్పగించాల్సి ఉంటుంది. అమెరికన్ చట్టాలకు లోబడి ఆయా దేశాలు వ్యవహరించేందుకు నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. అయితే అసాధారణ పరిస్థితుల్లోనే అప్పగింత జరుగుతుంది. మానవీయ కోణం ఆధారంగా చిలీ మాజీ అధ్యక్షుడు అగస్టో పినోచెట్‌ను అమెరికాకు అప్పగించేందుకు బ్రిటన్ నిరాకరించింది. అదానీ, ఇతరుల కేసులో ఇది వర్తించదు' అని బాత్రా స్పష్టం చేశారు.



## గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

ఈనెల 30న పాలమూరులో రైతు దినోత్సవ సభ

డిసెంబర్ 7%-%9 వరకు హైదరాబాద్‌లో లేజర్ షో, కార్నివాల్, సాంస్కృతిక వేడుకలు

ఉన్నతస్థాయి సమీక్షలో ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో అమలు చేసిన విప్లవాత్మక పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను గడపగడపకూ చేర్చాలని ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ విజయోత్సవాల్లో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని అధికారులను ఆదేశించింది.

# గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో ఉపసంఘం సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, సీఎంవో అధికారులు పాల్గొన్నారు. వచ్చే నెల 9వ తేదీ వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేసింది.

**అన్ని మాధ్యమాల ద్వారా ప్రచారం: భట్టి**

డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ వివిధ శాఖల పరిధిలో అమలైన పథకాలు, కార్యక్రమాల గురించి ఆయా శాఖలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఇందుకోసం సోషల్ మీడియా సహా అన్ని మాధ్యమాలను ఉపయోగించుకోవాలని కోరారు. విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు దినోత్సవంతోపాటు సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా లేజర్ షో, కార్నివాల్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళల అభ్యున్నతి కోసం చేపట్టిన 70 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీల కల్పన, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ తదితర పథకాల గురించి మహిళలందరికీ తెలియజేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు సూచించారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అన్ని ఆర్టీసీ బస్సులపై ప్రజా ప్రభుత్వ పాలన విజయాలను తెలియజేసేలా ప్రకటనలు తయారు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటుపై పాఠశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సీఎం చేతుల మీదుగా ఆరు పాలసీల విడుదలకు ఏర్పాట్లు: సీఎస్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు, 200 విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభిస్తున్నామని.. 9,007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆరు ప్రధాన పాలసీలను విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

# ధరణితో రైతులకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు మల్లన్నసాగర్ నుంచి తాగునీటిని సరఫరా చేసేందుకు చేపట్టిన ప్రాజెక్టు కోసం యాదగిరిగుట్టలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ పైలాన్ పనులకు శుక్రవారం మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు భారీగా కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు రైతుల భూములు అడుగుతుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డుకొంటున్నారని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేదలకు పంచిన 20 వేల ఎకరాల భూములను బీఆర్ఎస్ పాలనలో కేవలం రూ.5 లక్షలు, రూ.6 లక్షలకు ఎకరం చొప్పున గుంజుకున్నారని ధ్వజమెత్తారు. నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో రూ.2,000 కోట్లతో అభివృద్ధి పనులను ఉత్సవాల్లాగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**మేడిగడ్డలాగే బీఆర్ఎస్ సర్కారు కూలింది: కోమటిరెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని, వారికి మతి భ్రమించిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ కూలినట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందని చురకలంటించారు. డిసెంబర్ 6వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతకుముందు మంత్రులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాల్గొన్నారు.

# ఖర్గే, రాహుల్‌కు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

రూ. 100 కోట్ల పరువు నష్టం నోటీసులు ఎదుర్కోవాలంటూ ఆయన హెచ్చరించారు.ముంబైకి 60 కిలోమీటర్ల దూరంలోని పాల్ఘర్ జిల్లాలోని విరార్‌లోని ఓ హోటల్‌లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు బీజేపీ నేత రూ.5 కోట్లు పంపిణీ చేశారని బహుజన్ వికాస్ అఘాడీ (బీవీఏ) నాయకుడు హితేంద్ర ఠాకూర్ మంగళవారం ఆరోపించిన క్రమంలో తావ్డే లీగల్ నోటీసు ఇచ్చారు.ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను సుదీర్ఘ రాజకీయ జీవితంలో అలాంటి చర్యలకు ఎన్నడూ పాల్పడలేదు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నేతలు తన పరువుకు భంగం కలిగించి పార్టీని దెబ్బతీయాలని చూశారన్నారు. కాంగ్రెస్ నేతలు తనకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని.. లేకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాలి. అందుకోసమే ఈ నోటీసులు పంపాను" అంటూ తావ్డే మీడియాకు వెల్లడించారు.

# విజేతలెవరో...?

ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పడిన రాహుల్ సోదరి ప్రియాంకాగాంధీ వాద్రా భవితవ్యం మరికొన్ని గంటల్లో తేటతెల్లం కానుంది. మహారాష్ట్ర, జార?ండ్‌తోపాటు ఉప ఎన్నికలు జరిగిన అసెంబ్లీ స్థానాలు, నాందేడ్, వయనాడ్ లోక్‌సభ స్థానాల్లో శనివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. మహారాష్ట్రలో మొత్తం 288 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 288 అసెంబ్లీ స్థానాలుండగా, 4,136 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 145 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మరోసారి మహాయుతి ప్రభుత్వమే ఏర్పాటయ్యే అవకాశం ఉందని సర్వేలు అంచనా వేసిన సంగతి తెలిసిందే. మొత్తం 81 శాసనసభ స్థానాలున్న జార?ండ్‌లో ఈసారి 1,211 మంది పోటీ చేశారు. జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) నేతృత్వంలోని 'ఇండియా' కూటమి, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే మధ్య అసలైన పోటీ నెలకొంది.

# బీసీల రాజకీయ ఆర్థిక వాటాకై ఢిల్లీని దిగ్భంధిస్తాం

## దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)... దేశంలో ఆస్తులు అగ్రవర్ణాలకు, అప్పులు పేద వర్గాలకు వరంగా మారుతున్నాయని ఇదే తరుణంలో పాలకవర్గాలు రాజకీయాలను ఖరీదైన క్రీడగా మార్చి పేదల ఆశలను ఆవిరిచేస్తున్నాయని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో ఆవేదను వ్యక్తం చేసారు.. అయితే ఈ దోపిడీ విధానం ఎన్నోరోజులు కొనసాగదని , మారిన కాలమాన పరిస్థితులు,యువత, మహిళల్లో పెరుగుతున్న చైతన్యం , అందుబాటులో ఉన్న టెక్నాలజీలను వినియోగించి రాబోయే పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు రాజకీయ,ఆర్థిక, విద్య ,ఉపాధి అవకాశాల్లో అందాల్సిన సమాన వాటాకై ఢిల్లీని దిగ్భంధిస్తామని దాసు సురేశ్ మీడియాకు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం నుండి ఢిల్లీకి తమ పర్యటన ఉండబోతుందని ఈ దిశగా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను,మహిళలను ఢిల్లీకి తీసుకెళ్లి వ్యూహాత్మకంగా బీసీల సత్తాను ఢిల్లీకోటకు చాటుతామని తెలిపారు.. దేశ సంపదపై అట్టడుగు వర్గాలు బలహీనవర్గాలు తమ వాటాను అడుగుతాయన్న నెపంతోనే దేశ జనగణనలో ఓబీసీల ఘనన చేపట్టడం లేదని దాసు సురేశ్ మండిపడ్డారు.రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటరీ ప్రతినిధులను కూడగట్టుకొని బృహత్తరమైన ప్రణాళికను చేపట్టనున్నామని తెలిపారు.. ఇదేవిధంగా దేశ జనాభా గణనలో బీసీల గణన ,మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, దేశవ్యాప్తంగా ఎటువంటి ప్రాతిపదిగా లేకుండా హడావుడిగా తీసుకొచ్చిన ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై దేశంలోని రాజకీయ పార్టీలను ఏకంచేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించనున్నట్టు దాసు సురేష్ తెలిపారు.. ఈడబ్ల్యూఎస్ వలన బీసీ ఎస్సీ ఎస్టీ లకు కొనసాగుతున్న తీవ్రమైన నష్టాన్ని న్యాయ నిపుణులతో మేధావులతో చర్చించి నివారణోపాయాలను, చేపట్టాల్సిన కార్యాచరణను నిర్ణయించడానికి ఆదివారం హైదరాబాదులో మేధావులతో చర్చను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.



# ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన వైకాపా పాలన

మళ్లీ ఏపిని గాడిలో పెట్టేందుకు నానా అగచాట్లు పడుతున్నామని శాసనసభ సమావేశాల్లో ఆయన వెల్లడించారు. 'జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబుఅన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభ లో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం. బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్-2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎనానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి.



# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాల విద్యార్థులు కీలకపాత్ర పోషించారు

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22 ....డిసెంబర్ 1వ తేదీన పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమంలో మాల విద్యార్థులు కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. మాలల సింహ గర్జన సభకు మాల కులస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాలలందరూ ఏకతాటిపై ఉన్నామని తెలియజేయడానికి ఈ సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలల సింహ గర్జన సభ పట్ల ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని చెప్పారు. మేము ఏ కులానికి వ్యతిరేకం కాదని అన్నారు.

# అదానీతో ఒక్క డీల్‌లోనే 1,750 కోట్లు

హైదరాబాద్: 'అదానీతో చేసుకున్న ఒక్క డీల్‌లోనే జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం ముట్టింది. గత ఐదేళ్లలో అదానీతో ఆయన ఎన్నో ఒప్పందాలు చేసుకున్నారు. వాటన్నింటికీ కలిపి ఇంకెంత లంచం ముట్టి ఉంటుంది?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్కులాగా జగన్ రాసిచ్చారని, ఆంధ్రప్రదేశ్‌ను అదానీప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు.

# విజయవాడ, విశాఖ మెట్రో డీపీఆర్‌కు ఆమోదం

విజయవాడ/అమరావతి: విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుల పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తొలిదశ పనులు చేపట్టడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టుల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కూడా సర్కారు ఆమోదముద్ర వేసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కేంద్రానికి పంపించింది. ఏపీ మెట్రోరైల్ ప్రాజెక్టుల రెండింటిలో ఒకటి రాష్ట్ర విభజన చట్టాన్ని అనుసరించి నూరుశాతం ఖర్చు భరించేలా, రెండోది నూతన మెట్రో పాలసీలో భాగంగా కేంద్రం పొందుపరిచిన కీలకమైన 'క్లాజ్'ను ప్రాతిపదికగా తీసుకుని పూర్తి ఖర్చు భరించేలా ఈ ప్రతిపాదనలు సిద్ధం చేశారు.రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను తీసుకొచ్చింది.దీనిలోని 13వ సెక్షన్‌లో విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం పూర్తి సహకారాన్ని అందిస్తానని పేర్కొంది. దీని ప్రకారం నిధులను నూరుశాతం కేంద్రమే భరించాలి. ఇక నూతన మెట్రో పాలసీలో రాష్ట్రాల్లోని ఏ నగరంలో అయినా అవసరమని భావిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే కేంద్రం మెట్రో ప్రాజెక్టులను నిర్మించే అవకాశం ఉంటుంది. దీనికి నూరుశాతం నిధులను కేంద్రమే భరిస్తుంది. 40 లక్షల జనాభా కలిగిన విశాఖ నగరంలో మెట్రో ఏర్పాటును కేంద్రం ప్రత్యేకంగా తీసుకోవచ్చు. ఈ రెండు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని విజయవాడ, విశాఖ మెట్రోల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను రూపొందించారు. దీని ఫలితంగా రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు 42,362 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వానికి తగ్గనుంది. కేంద్రం నుంచి అనుమతులు రాగానే తొలిదశ మెట్రో పనులు ప్రారంభించటానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్ధంగా ఉంది. కారిడార్-1లో భాగంగా విజయవాడలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్(పీఎన్‌బీఎస్) నుంచి గన్నవరం వరకు 25.95, కారిడార్-2లో పీఎన్‌బీఎస్ నుంచి బందరు రోడ్డు మీదుగా పెనమలూరు వరకు 12.45, చొప్పున మొత్తంగా 38.40 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టాలని భావిస్తోంది. విశాఖపట్నంలో కారిడార్-1లో భాగంగా స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.40, కారిడార్-2లో గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07, కారిడార్-3లో తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకు 6.75 కిలోమీటర్ల చొప్పున మొత్తం 46.23 కిలోమీటర్ల మేర తొలిదశ పనులు చేపట్టనుంది. కేంద్రం నుంచి అనుమతులు రాగానే, విజయవాడ, విశాఖ నగరాల్లో ఎంఏయూడీ, కార్పొరేషన్, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, ఆర్అండ్‌బీ తదితర శాఖలతో కమిటీలు ఏర్పాటు చేస్తారు. కారిడార్ల మార్గంలో ఆయా శాఖలు తక్షణం చేయాల్సిన పనులకు సంబంధించి చర్చిస్తారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం ఆయా శాఖలు పనులు ప్రారంభిస్తాయి. భూసేకరణ ప్రతిపాదనలు గతంలోవే కాబట్టి.. మెట్రో స్టేషన్లకు సేకరణ పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. సెంట్రల్ డివైడర్ పైపిల్లర్ల పనులకు ఇబ్బందులు లేవు కాబట్టి.. భూసేకరణ జరిగే వరకు వేచి చూడకుండా, టెండర్లు పిలిచి పనులు అప్పగించనున్నారు.





## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన టీ పీసీసీ ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కె. గాంధీ నాయక్

### రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మహేష్ గౌడు తో విశ్లేషించిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాంధీ నాయక్

ఎల్బీనగర్ 22 నవంబర్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం టీపీసీసీ ఆదివాసి గిరిజన వైస్ ఛైర్మన్ కె. గాంధీ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చ గాంధీ నాయక్ చర్చించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయఢంకా మోగించేందుకు తమ భవిష్యత్తు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో విశేష సేవలు అందించిన క్రియాశీల నాయకులు, గాంధీ నాయక్ వంటి వారికి సముచిత స్థానం లభిస్తుందని, తమ పూర్తి సహకారం ఎల్లవేళలా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడుతో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా విశ్లేషించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాంధీ నాయక్ తో పాటు ఎస్టీ సెల్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ నాయక్, శంకర్ నరేష్,తిరుపతి నాయక్, రవి నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కాలేజీ లో జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

### అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 22 నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని మీడియాతో సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క సదస్సులో మాదిగ మేధావులు,ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మరియు మన చౌటుప్పల మండలం నుండి మాదిగల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, దళిత సీనియర్ నాయకులు బోయ దేవేందర్, ఊదరి వెంకటేష్ మహజన్,పస్తాం గంగ రాములు,ఆరుట్ల లింగస్వామి,బోయ గణేష్,తూర్పుంటి రవి,సుక్క అర్జున్,దొనకొండ కృష్ణ,ఉదరి నరసింహ,గ్యార సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## రేపు కాపు తెలగ బలిజ ఒంటరి సంఘం వనస్థలిపురం ఆధ్వర్యంలో 37వ కార్తీకమాస వనభోజన మహోత్సవం



ఎల్బీనగర్, 22 నవంబర్కాపు తెలగ బలిజ ఒంటరి సంఘం వనస్థలిపురం ఆధ్వర్యంలో 37వ కార్తీక మాసం వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు శివ కోటేశ్వరరావు, అసోసియేట్ అద్యక్షులుఏ. కాశీపతి ప్రధాన కార్యదర్శి ఎం. పున్నయ్యలు తెలిపారు. ఈనెల 24 ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాపు భవనం ఎదురుగా ఉన్న చత్రపతి శివాజీ క్రికెట్ గ్రౌండ్, ఎన్జీవోస్ కాలనీ, వనస్థలిపురం లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి కాపు బంధువులు మరియు కాపు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కాపు సంఘం కార్యవర్గం సభ్యులు, కుల పెద్దలు, బంధువుల సహకారంతో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి కాపు కులస్తులు హాజరై తమ యొక్క సమస్యలను చెప్పు కోవాలని వారు కోరారు.



## జాగో బంజారా చలో సంగారెడ్డి - భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఈనెల సంగారెడ్డి జిల్లాలోని గుడి తండా దగ్గర పసల్వాడి గ్రామం ఈనెల తేదీ 24 -25 ఆదివారం, సోమవారం రోజున జరిగే జాతీయ స్థాయి లో జరిగే గోర్ మలవో సేవాలాల్ మహారాజ్ మహా బోగ్ మరియు సంస్కృతిక కార్యక్రమాలు. అంతరించి పోతున్న బంజారా సమాజ్ లోని సంప్రదాయాలు, కట్టుబాట్లు,పెళ్లిళ్ల సంప్రదాయం, గోర్ సమాజంలో గుర్తు చేస్తూ. నవంబర్ 24,25 - 2024 నాడు గుడి తండా, సంగారెడ్డి జిల్లాలో జరిగే గోర్ మాళవో కి దేశంలోని నలుమూలల నుంచి బంజారా ప్రజలు హాజరు అవుతారు కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉండే ప్రతి బంజారా బిడ్డ ప్రతి తండా నుండి అట్టి కార్యక్రమానికి రావాల్సిందిగా, బంజారా సమాజం పెద్దా ఎత్తున్న పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపుని ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఫీజు గోడు తీరేది ఎన్నడు, స్కాలర్షిప్ రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు...?

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 22తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా పాలన కొనసాగుతుందని,6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు.మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి 6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి,పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు,లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది , ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్, నాయకులు శ్రవణ్, అజయ్, నందు ,బన్నీ, శిరీష, పల్లవి,రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ మాస్టర్ ప్లాన్ ను ఆమోదించి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### సిపిఎం జిల్లా నాయకుల డిమాండ్



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)..నల్లగొండ మాస్టర్ ప్లాన్ ను గత 38 సంవత్సరాల క్రితం రూపొందించిందని దానిని మార్పులు చేస్తూ నలగొండ నూతన మాస్టర్ ప్లాన్ ఆమోదించి అభివృద్ధికి నిధులు పెంచే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు శుక్రవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో జీవో నెంబర్ 594 ద్వారా ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ద్వారానే నేటికి నల్లగొండకు అభివృద్ధి నిధులు కేటాయింపబడుతున్నాయని అన్నారు. 2014లో మాస్టర్ ప్లాన్ లో రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియల్ జోన్, పబ్లిక్, సెమీ పబ్లిక్, సెమి రెసిడెన్షియల్ సెమీ కమర్షియల్ జోన్, అర్బన్ బేసిడ్ ( పట్టణ శివారు ప్రాంతాల) జోన్ లాగా విభజించి నలగొండ మాస్టర్ ప్లాన్ బ్లూప్రింట్ విడుదల చేశారని గుర్తు చేశారు వాటిపై అనేక అభ్యంతరాలు ప్రజలు దరఖాస్తు రూపంలో ఇచ్చారని వాటిని సమీక్షించి మార్పులు చేస్తూ పూర్తిస్థాయి మాస్టర్ ప్లాన్ ప్రవేశపెట్టాల్సిన నలగొండ మున్సిపల్ పాలకవర్గం 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. ఈ నెల 28న నలగొండ పట్టణానికి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అభ్యంతరాలను సమీక్షించి మాస్టర్ ప్లాన్ ఆమోదింపజేసి అందుకు అనుగుణంగా నిధులు పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మాస్టర్ ప్లాన్ ఉండడం ద్వారా 33 ఫీట్ల రోడ్లు, 150 ఫీట్ల రోడ్లు ఉంటాయని, కొత్తగా వస్తున్న వెంచర్లలో 10 శాతం భూమిని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేస్తూ వినోదం ఇతర అవసరాలకు పార్కుల అభివృద్ధి, అమృత స్కీం ద్వారా మంచినీటి పైప్ లైన్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణానికి కేంద్రం నుండి వస్తున్న నిధులు మరిన్ని పెరిగే అవకాశం ఉందని గుర్తు చేశారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి మాస్టర్ ప్లాన్ లో కొన్ని మార్పులు చేస్తూ భవిష్యత్తు ఇరవై సంవత్సరాలకు ఉపయోగపడే విధంగా రూపొందించాల్సిన మాస్టర్ ప్లాన్ నేటికి 40 సంవత్సరాలు అయినా నల్గొండ పట్టణానికి మాస్టర్ ప్లాన్ రూపొందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.. గత మాస్టర్ ప్లాన్ లో ఉన్న ఇండస్ట్రియల్ గ్రీన్ జోన్లలో ప్రస్తుతం అనేకమంది ఇండ్లు నిర్మించుకొని రెసిడెన్షియల్ ప్రాంతంగా మారిపోయిందని అన్నారు. ఇల్లు నిర్మించుకునే వారు పర్మిషన్ కోసం మున్సిపాలిటీ దరఖాస్తు పెట్టుకోగా అనుమతి ఇవ్వకపోయినా ఇండ్లు నిర్మించుకున్నారని దాని ద్వారా మున్సిపాలిటీ ద్వారా పర్మిషన్ మరియు ఇంటి టాక్స్ ఆదాయం కోల్పోతుందని, మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న స్కీములు అమృత్యులాంటి ఇతర అనేక స్కీములు మాస్టర్ లేకుంటే వెనక్కి పోయే ప్రమాదం ఉందని అన్నారు. కాబట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ పట్టణ అభివృద్ధికి కావలసిన ప్రధానమైన నల్గొండ మాస్టర్ ప్లాన్ ఆమోదానికి ఉన్న ఆటంకాలను సమీక్షించి వెంటనే ఆమోదింప చేయడానికి కావలసిన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, భూతం అరుణ, మారగోని నగేష్, గుండాల నరేష్, సలివోజు సైదాచారి, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## మన ఊరు మన బడి పనులు పరిశీలించిన నాబార్డ్ మేనేజర్.

కోరుట్ల , వార్త మిర్రర్ నవంబర్ 22.

కోరుట్ల కస్తూరిభాగాంధీ ఉన్నత పాఠశాల కల్లూరు లో మన ఊరు మన బడి పనులను శుక్రవారం నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర, జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులు, త్రాగు నీరు వసతి, మొదలగు వాటిని పరిశీలించారు.5 డిజిటల్ తరగతి గదులలో ఏర్పాటుచేసిన ఇంటరాక్టు ఫ్లాట్ పానెల్ బోర్డులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృశ్య, శ్రవణ బోధన ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అవగాహన చేసుకోగలుగుతారని అన్నారు. పాఠశాలలో మెరుగుపరచాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కె. సుమలత, సి ఆర్ పి పి. గంగాధర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పట్టాభూమిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### సబ్ కలెక్టర్ లో వినతి

మిర్యాలగూడ, నవంబర్ 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలం రాళ్లవాగుతండాలోని సర్వే నంబర్ 301/2లోని రైతు అయిన తన తండ్రి మాన్యనాయక్ భూమిలో శ్రీ ఎస్సిఎల్ ఇన్ఫ్రా టెక్ లిమిటెడ్ వారు అక్రమంగా మట్టి మైనింగ్ చేసి తవ్వుతూ తీసుకు వెళ్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన రైతు ధీరావత్ మోతిరాం స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ తనకు 301/2 సర్వే నంబర్ లొ సుమారు 3ఎకరాల 35 గుంటల భూమి ఉందని, డిజిటల్ పాస్ బుక్ ఉందన్నారు. ఇంఫ్రాటెక్ లిమిటెడ్ ప్రభుత్వం నుండి సర్వే నంబర్ 439లో సుమారు 9 గుంటల భూమిలో మైనింగ్ అనుమతి తీసుకుని, ఆ భూమికి పక్కనే ఉన్న తన భూమిలో కూడ అక్రమంగా వచ్చి మట్టి తవ్వుకుని తీసుకెళ్తున్నారని ఆరోపించారు. సదరు కంపెనీ వారిని ప్రశ్నించగా మాకు అనుమతులున్నాయని మొండిగా చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమికి తూర్పున మట్టి రోడ్డు, పడమర అటవీ భూమి, ఉత్తరం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 439, దక్షిణం దేరావత్ మాన్య, వెంకటరమణల భూమి గోడ ఉందని ఆయన చెప్పారు. 302/1సర్వే నెంబర్ లో తనకున్న 3.35 ఎకరాల భూమికి హద్దులు, అతను లీజ్ పై తీసుకున్న మైనింగ్ అనుమతి భూమికి హద్దులు నిర్ణయించి తనకు న్యాయం చేయాలని కోరారు.



## మహబూబ్నగర్ కలెక్టరేట్ లో బీసీ కమీషన్ చైర్మన్ ను కలిసి మెమోరండం అందజేసిన జిల్లా నాయకులు

మహబూబ్నగర్, నవంబర్ 22(వార్త మిర్రర్):

మహబూబ్నగర్ కలెక్టరేట్ కార్యాలయంలోశుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ ని కలిసి రజకుల సమస్యలపై మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు ,పట్టణ అధ్యక్షులు సిహెచ్. నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు బాలు బండారి,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడేలయ్య నాగేష్........జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు మాట్లాడుతూ 77 సం.ల ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్న మాకు న్యాయం చేయాలని,రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని,10 లక్షల రూ. రజక బంధు ప్రకటించాలని,45 సం.లు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభీ పోస్టులు, కాంట్రాక్టు మాకే కేటాయించాలని, మండల కేంద్రంలో అధునాతన మోడ్రన్ వాషింగ్ మిషనరి ఏర్పాటు చేయాలని, 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ దృష్టికి తీసుకువెళ్లారు అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## స్వర్గీయ హన్మంతు నాయక్ విగ్రహా ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి నవంబర్ 22 వార్త మిర్రర్ :కొండమల్లెపల్లి మండల పరిధిలోని గాజీనగర్ వద్య తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ నేనావత్ హన్మంతు నాయక్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,వారి విగ్రహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించి,వారి సేవలను కొనియడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ నేనావత్ హన్మంతు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే అన్నారు.నేనావత్ హన్మంతు ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలులో కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంఈఓ బాలు

మిర్యాలగూడ , నవంబర్ 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్ లో హెడ్ కుక్ పోస్ట్ ఖాళీగా ఉన్నది మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ కోరారు. మిర్యాలగూడ లో అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుతున్నామని మండల విద్యాధికారి లావూరి బాలు తెలిపారు. 45 సంవత్సరాల వయసు లోబడి, ఏడవ తరగతి కనీస విద్యారత కలిగి, వంట నైపుణ్య అనుభవం కలిగిన, స్థానిక మండల నివాసం కలిగిన మహిళ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హతలున్న వారు మండల వనరుల కేంద్రంలో ఈ నెల 30లోపు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.



## అవంతిపురంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం

మిర్యాలగూడ, నవంబర్ 22:-( వార్త మిర్రర్) పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో శుక్రవారం గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు మరియు 59 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. కార్యక్రమంలో ఆలగడప పశు వైద్యశాల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, జెవిఓ వెంకటేశ్వర్లు, విఏలు శ్రీకాంత్, సుభాన గోపాలమిత్ర ఎం శివారెడ్డి, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, హరికృష్ణ రైతులు పాల్గొన్నారు



## తెలంగాణ టూరిజం బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డు గ్రహీతకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22

తెలంగాణ టూరిజం లో రాష్ట్ర స్థాయి బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం. తెలంగాణ టూరిజం హరిత రిసార్ట్స్ జన్నారంకు చెందిన రిసార్ట్ మేనేజర్ వీరేందర్ సింగ్ కి రాష్ట్రస్థాయిలో బెస్ట్ ఫర్ ఫార్మర్ అవార్డు రావడం చేత జగిత్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మనటేరింగ్ కమిటీ ఎస్టి ఎస్సి అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసంగ వేణు షాలుతో సత్కరించారు. రాయికల్ మండలం వెన్నముద్దల గండి సందర్శనార్థం విచ్చేసిన సమయంలో వారిని రాయికల్ ఆహ్వానించి ఆదివాసి దళిత కుల పోరాట సమితి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో వెన్నెముద్దల గ%శీ%డ్డి ఆదివాసి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో సహకరించాలని మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ టూరిజం వారికి తెలియజేయాలని, వెన్నెల ముద్దల గండి ప్రకృతి రమణీయమైన మరియు ఆరాధ్యమైనదని ఆధ్యాత్మిక స్థలమని, వర్షాకాల సమయంలో షూటింగ్స్ లకు మంచి స్పాట్ అని, దీనిని అభివృద్ధి పరచినట్లయితే జగిత్యాల జిల్లాకు కొంత ఆర్థిక వనరులు చేకూరుతాయని మరియు ఈ ప్రాంత ఆదివాసీలకు శిక్షణ ఇచ్చి అక్కడ స్టాల్స్ ఓపెన్ చేసే విధంగా ఉంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కుడి మేత శంకర్ పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన ఉప్పల వెంకటేష్

**– మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఈ నెల 27వ తేదీన హైదరాబాదులోని బిఎంఆర్ కన్వెన్షన్ లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్,డాక్టర్ భావన వివాహ మహోత్సవానికి రావలసిందిగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారిని నందిని నగర్,హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.



## తార్నాకలో ప్రారంభమైన జాతీయ స్థాయి సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ మీట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22.... తార్నాక ఫోరం ఫర్ సీనియర్ సిటిజన్స్, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఫర్ స్పోర్ట్స్, గేమ్స్, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న 3వ టోర్నమెంట్ శుక్రవారం తార్నాకలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా రూపొందించిన స్పోర్ట్స్ అసోసియేషన్ పతాకాన్ని ఓయూ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. తిరుపతిరావు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ లో క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్ తో పాటు పలు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది 61 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజెన్స్ హాజరయ్యారు.వయోభారాన్ని మరిచిపోయి వృద్ధులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ టి.వి.రావు, సెక్రటరీ శేషసాయి, మనోహర్ రెడ్డి, జెలందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ ఐనాల. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ డా. పి. మోహన్ రావు, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజలింగంపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు పున:ప్రారంభం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 22: భీమారం మండలం రాజలింగంపేట మారుమూల గ్రామంగా ఉండడం వల్ల గత చాలా కాలం నుండి ఈ గ్రామానికి బస్సు సౌకర్యం సరిగా లేదు రాజలింగంపేట గ్రామస్తులు వేరే వేరే ప్రాంతానికి బస్సులో వెళ్లాలంటే ఇరు ప్రక్కల ఉన్న గంభీర్ పూర్, గోవిందారం గ్రామానికి వెళ్లి బస్సు ప్రయాణం చేయవలసి వచ్చేది కొన్ని సంవత్సరాల క్రితం నుండి రాజలింగంపేట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన అది ఎప్పుడు వస్తుందో రాదో అనే అయోమయంలో గ్రామస్తులు ఉండేవారు. తరువాత ఆ సౌకర్యం కూడా పూర్తిగా బంద్ కావడంతో గ్రామస్తులకు మళ్లీ ఇబ్బందులు తప్పలేదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గ్రామానికి వచ్చిన సందర్భంలో మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరేటి మల్లేశం రాజలింగంపేట గ్రామ ప్రజలు తెలపడం జరిగింది.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. తక్షణమే చర్య తీసుకుని కోరుట్ల డిపో నుండి రోజుకు నాలుగు సార్లుబస్సు ప్రయాణించే విధంగా ఆర్టీసీ బస్సును పున: ప్రారంభింపజేశారు. అని ఈరోజు మొదటిసారిగా గ్రామానికి వచ్చిన బస్సుకు గ్రామ ప్రజలు పూజలు చేసి పండగ వాతావరణాన్ని కల్పించుకొని సంతోషం వ్యక్తం చేశారని గ్రామం అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం ఎంతైనా అవసరమని నీరేటి మల్లేశం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు . తెలుపుతూ ఇదివరకు



కూడా గత బతుకమ్మ పండుగకు సంబంధించిన బతుకమ్మ ఘాటును కూడా సౌకర్యంగా ఉండేలా చేసిన ఆది శీనుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు ప్రజలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరేటి మల్లేశం, గుగ్గిళ్ళ గంగారం, బండపల్లి సంజీవ్, తోకల గంగ నరసయ్య, దేశవేని లక్ష్మీరాజం, శివ నూరి నారాయణ, కొండ రాజయ్య( సిపిఐ నాయకులు ) సుంకపాక రాజు, సుంకపాక మధు, నేరెళ్ల సత్తయ్య, నేరెళ్ల గంగాధర్, జడల నడిపి గంగరాజం, శంకర్, మురళి దాసరి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బికేఎంయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ :దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో శు క్రవారం నాడు బికెఎంయు కరపత్రాలను ఆవిష్కరించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సు డిసెంబర్ 7న శంషాబాద్ లో భారత దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అనే అంశంపై రాష్ట్ర జరుగుతుంది ఈ సదస్సుకు బి కే ఎం యు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు పెరియర్ స్వామి,గుల్బర్ సింగ్ కొరియా ప్రొఫెసర్,అరగోపాల్ గారు పాల్గొంటారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహమాట్లాడుతూ.... మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులను తగ్గించి తగ్గిస్తా ఉందని దీని కారణంగా మరియు ఉపాధి కార్మికులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ కూలీలకు 2 వందల రోజులు పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా న రోజువారి 700 రూపాయలు వేతన ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలనీ వికలాంగులకు వితంతువులు ఒంటరి మహిళలు పెన్షన్లను రెట్టింపు ఇవ్వాలని డిమాండ్



చేశారు రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి కే ఎం యు జిల్లా ఉపాధ్యక్షులు మోగిల్లా వెంగళయ్య, దేవరకొండ మండల కార్యదర్శి కిన్నెర భారీములు , నాయకులు జూలూరి వెంకట్రాములు, కిన్నెర యాదయ్య, వలమల్ల బక్కయ్య, ఏషామోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు లో బస్ డిపో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ

వార్త మిర్రర్ మోత్కూర్ నవంబర్ 22మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల %ڑ% ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ, బస్ డిపో ఏర్పాటుకై స్థానిక కొత్త బస్టాండ్ లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ఇక్కడ డిగ్రీ, కళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ చదువులను ఇంటర్మీడియట్ వరకే స్వస్థి చెప్పవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడ డిగ్రీ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకోవాలంటే 55 కి.మీ దూరంలో ఉన్న రామన్నపేట, నల్లగొండ, 70 కి.మీ సూర్యాపేట 100 కి.మీ దూరంలో ఉన్న హైదరాబాద్ వెళ్లవాల్సి వస్తుందని, తద్వారా ఉన్నవారికి ఉన్నత విద్య, పేద వారికి ప్రాథమిక మిధ్య అన్నట్లుగా ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఆర్టీసీ బస్ డిపో లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన రావాణ మార్గం లేక తమ చదువులను పదోతరగతి వరకు కొనసాగిస్తున్నారని అన్నారు.ఇప్పటికి అనేక గ్రామాలకు రావణామార్గం లేక ప్రజలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1989 సం... మోత్కూరుకు మంజూరైన ఆర్టీసీ బస్ డిపో నాడు ఇక్కడున్న నాయకుల మధ్య ఐక్యత వరంగల్ జిల్లా తొర్రురు వెళ్లిపోయిందని తెలిపారు.2015 సం...లో మరోమారు ఆర్టీసీ స్థల పరిశీలన చేసిన ఆర్టీసీ నేటికి కార్యాచరణ అమలులోకి రాచడం లేదన్నారు.1989 సం.. నుంచి ఈ




ప్రాంతం నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు డిగ్రీ, డిపో ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు ఇచ్చి ప్రజాప్రతినిధులు ఎన్నికైనా హామీలు అమలు చేయడం లేదన్నారు.. ఇప్పటికైనా మూడున్నర దశాబ్దాల మోత్కూరు ప్రాంత చిరకాల కోరిక" ను అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య,నాయకులు అర్ధ ప్రతాప్ రెడ్డి, దామరోజు సత్యనారాయణ మహేందర్ , మధు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన సంబరాలలో పాల్గొన్నా ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 22 వార్త మిర్రర్ :తెలంగాణ ప్రజా పాలన సంబరాలలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సంస్థ వారి ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్రఅర్ అండ్ బి, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ, భువనగిరి ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి,మందుల సామేలు, బత్తుల లక్ష్మా రెడ్డి,వేముల వీరేశం,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రసంగిస్తూగత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను ప్రభుత్వం అమలు చేసి చూపించింది అన్నారు.ఇది రాజకీయ వేదిక కాదు, అధికారిక కార్యక్రమం అయినా నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది.గత ప్రభుత్వ హయాంలో ఒక కుటుంబం అధికారం, ధన దాహానికి నా తెలంగాణ ఆగం అయింది, అప్పుల పాలయ్యింది, గోస పడ్డది అన్నారు.ప్రజలు మార్పును కోరుకున్నారు, తమ మనసులోని బాధను ఓటు రూపంలో తీర్పు ఇచ్చారు, ప్రజా ప్రభుత్వం వచ్చింది.నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నది అని అన్నారు.ఇది ప్రజల ప్రభుత్వం. పేదలు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజన, మైనారిటీ, బడుగు బలహీన వర్గాల బాగు కోసం పనిచేస్తున్నది అన్నారు.యువకులు, విద్యార్థులు, నిరుద్యోగుల ఆశలు తీరుస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, ప్రతి పేద ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7, 2024 నాటికి సంవత్సరం పూర్తవుతున్నది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి 48 గంటలలోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలైన మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు



ప్రభుత్వం పెంచి ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను మొత్తం 1835 కి పెంచింది.ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి 500 రూపాయలకే వంటగ్యాస్ సిలెండర్ సరఫరా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది అని అన్నారు.పేద, బడుగువర్గాల సొంత ఇంటికల నెరవేర్చేందుకు ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.అభయహస్తం హామీల అమలు కోసం "ప్రజాపాలన" కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా మార్చి అక్కడ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలనుండి వారి సమస్యలపై దరఖాస్తుల స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని పేర్కొన్నారు.కవులు, కళాకారులు, సినిమా రంగానికి చెందినవారిని ప్రోత్సహించేందుకు ప్రజా కళాకారుడు గద్దర్ పేరిట అవార్డులను ప్రదానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ, భువనగిరి ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి,మందుల సామేలు, బత్తుల లక్ష్మా రెడ్డి,వేముల వీరేశం,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ అధికారులు పాల్గొన్నారు.



# మన గోశాలకు పశుగ్రాసం పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు కోల శంకర్ మూగజీవాలపై తన ఉదారతను చాటుకున్నారు. రాయికల్ పట్టణ శివారులోని మన శివాలయం ఆవరణలో ఉన్న మన గోశాలలో పశుగ్రాసం కొరత ఏర్పడినట్లు తెలుసుకుని శుక్రవారం రోజున ఒక్క ట్రాక్టర్ వరిగడ్డిని దానం చేశారు. ఇట్టి పశుగ్రాసాన్ని రామజీపేటకు చెందిన దశమందం మధు వారి ట్రాక్టర్ లో ఉచితంగా తీసుకొని వచ్చారు. మంద సాయిలు, మంద రాజేందర్ సేవా చేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మూగ జీవాలకు గ్రాసం దానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాగే ప్రతి ఒక్కరు గోశాలకు పశుగ్రాసం అందించి గోవులను రక్షించాలని కోరారు. వీరికి మన శివాలయం తరుపున ధన్యవాదములు తెలిపారు. కోల శంకర్, దసమందం మధు లను పలువురు అభినందించారు.




## రైతులు పండించిన ధాన్యాని

### ఆరబెట్టేందుకు నిల్వ ఉంచేందుకు సెంటర్లను ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు, ధాన్యం ఎండబెట్టుకునేందుకు సెంటర్స్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ, ఆర్ అండ్ బి శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలోనే ఆసియా ఖండంలోనే లేని రైస్ మిల్లులున్నాయని మొదటి స్థానంలో బియ్యం పరిశ్రమ ఉందని ఆయన అన్నారు. దీంతో జిల్లా నలుమూలల నుండి ధ్యాన్యం అమ్ముకునేందుకు అధికంగా రైతులు మిర్యాలగూడకూ వస్తుంటారని ఆయన తెలిపారు. రైతులు పడిగాపులు పడకుండా ఉండేందుకు ఎండ బెట్టేందుకు, నిల్వ చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో నల్లగొండ, భువనగిరి ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి, వేముల బాలునాయక్,మందులసామ్యూల్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# వరి కొయ్యలను కాల్చొద్దు.. ఇలా చేస్తే లాభం

తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి 22వరి కొయ్య లను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, అల్లీపూర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సుమలత అన్నారు. వరి కోయ్యలను కాలిస్తే కలిగే ముప్పు వలన పరిణామాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వార్త మిర్రర్ ప్రతినిధి తిరుమల శంకర్ తో మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రస్తుత కూలీలు కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుండడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుంది. పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారని, తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని దహనం చేస్తున్నారు. రైతుల అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజలవణాలు నశిస్తాయని భూసారానికి ముప్పు పొంచి ఉందని అన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలువరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపో తుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు, ఉడుములు, తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని, దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయని అన్నారు. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందిని అన్నారు.కలియ దున్నితే లాభాలువరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు



తగ్గుతుందని, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవు తుందన్నారు. మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం ఫాస్ఫరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు, మాంగనీస్, ఇనుము మరియు క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయి. నేలలో కరగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చుని తెలిపారు.

# గ్రామ పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు

కల్వకుర్తి నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-పల్లెల్లో ప్రత్యేకధికారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి రెండు మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం వారు చుట్టా చూపుగా గ్రామాలకు రావడంతో పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లుగా అస్తవ్యస్తంగా మారిపోయింది. పారిశుధ్యం పై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. కల్వకుర్తి మండలం లో 24 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రత్యేక అధికారులు నామమాత్రంగానే పల్లెల మొఖం చూడడం లేదు. దీంతో గ్రామాల్లో పర్యవేక్షణ కరువైంది. ఫలితంగా స్థానిక కార్యదర్శులపైనే మొత్తం భారం పడుతుంది. ప్రత్యేకధికారుల పాలనకు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధులు సర్పంచులు ఖర్చుల నిమిత్తం వాడేసుకున్నారు. దీంతో ఇప్పుడు ఖాతాలో ఒక్క పైసా కూడా లేకపోవడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమ కావడం లేదు. దీంతో పాలన మొక్కుబడిగా సాగుతుంది. గ్రామాలలో పారిశుద్ధ పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదు. గతంలో చేపట్టిన పలు పనులకే నెలలు తరబడి బిల్లులు పెండింగులో ఉండడంతో కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకుండా పోయింది. గ్రామ పంచాయతీల్లో నిధులకు కటకట... గ్రామ పంచాయతీలల్లో నిధుల కటకటను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. ఖాతాలో డబ్బులు లేక అత్యవసర పనులకు ఖర్చు చేయలేక సతమతమవుతున్నారు. పారిశుధ్యకార్మికులకు జీతాలు, బోర్ల మరమ్మతు పనులు, పంచాయతీ ట్రాక్టర్ నెలవారి బ్యాంకు వాయిదా, గ్రామాలలో విద్యుత్ దీపాల.. బకాయిలు ఇవన్నీ




కచ్చితంగా చెల్లించాల్సిందే నిధులు లేకపోవడంతో ఈ బరువు బాధ్యతల గురించి ప్రత్యేక అధికారులు ఆంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ కార్యదర్శులు అప్పులు చేసి ఎలాగోలా కార్మికుల జీతాలు సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కొక్క గ్రామపంచాయతీ అప్పు లోనే ఉంది. ప్రత్యేకధికారులు ఖర్చు విషయంలో ముఖం చాటేయడంతో భారమంతా పంచాయితీ కార్యదర్శులపైనే పడుతుంది. నాలుగు రోజులు ఉండిపోయే వాళ్ళమని ప్రత్యేకధికారులు దాటవేత ధోరణిని అనుసరిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

## ప్రధాని నరేంద్ర మోదీకి సూచనలు చేసేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉంది..... కేశబోయిన శ్రీధర్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22.....ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సూచనలు చేసేందుకు అరుదైన అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. ఈ మధుర క్షణాలను ప్రజలతో పంచుకోవడం ఎంతో గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. 31/10/2024 రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి నా సూచనలు అందించే అరుదైన అవకాశం నాకు లభించిందన్నారు. ఈ సూచనలను పి ఎం ఓ కార్యాలయం 16/11/2024 న అధికారికంగా స్వీకరించడం జరిగిందన్నారు. నా సూచనల గురించి పి ఎం ఓ కార్యాలయం నుండి నాకు కాల్ రావడం నాకు గర్వంగా మరియు ఎంతో గౌరవంగా అనిపిస్తోందని పేర్కొన్నారు. ఇది నా జీవితం లో ఒక కీలకమైన ఘట్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అపూర్వమైన క్షణాన్ని మీ అందరితో పంచుకోవడం నాకు చాలా సంతోషకరంగా, బాధ్యతతో కూడినదిగా అనిపిస్తోందని కేశ బోయిన శ్రీధర్ పేర్కొన్నారు.



## తెలంగాణ వెటరన్స్ ర్యాంకింగ్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ కు నగర డిప్యూటీ మేయర్ కు ఆహ్వానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 22 .. తెలంగాణ వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 14న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో నిర్వహించనున్న రెండో తెలంగాణ వెటరన్స్ ర్యాంకింగ్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దయాకర్ కుసుమ, సెక్రెటరీ నవీన్ కుమార్, మురళి, హరి నందన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ ఆత్మీయ మాదిగ సమ్మేలానికి భారీగా తరలిరండి

మిర్యాలగూడ, నవంబర్ 22:- (వార్త మిర్రర్) నల్లగొండ నాగార్జున కాలేజీ ఆవరణలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి మాదిగ ఉద్యోగులందరూ తరలిరావాలని మాదిగ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మచ్చ సైదులు ప్రధాన కార్యదర్శి కత్తి అంజి లు అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన మాదిగల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయటం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి తమ వంతు సహకారం ఉంటుంద5న్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగురి రాము, బచ్చలకూరి సైదులు, చిట్యాల జానయ్య, కోట విజయ్, ఈట నాగేందర్, దర్శనం సైదులు, సందీప్ కుమార్, నెమ్మాది వెంకటేశ్వర్లు, ఇంద్రపల్లి లక్ష్మయ్య, దైద సత్యం, దేవరకొండ సైదులు, మడుపు శ్రీను పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే సమాచార ఎంట్రీ పనులకు శ్రీకారం

మిర్యాలగూడ నవంబర్ 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలో సమగ్ర సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వే సమాచారాన్ని కంప్యూటర్లో ఎంట్రీ చేసే పనులను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని 46 గ్రామపంచాయతీల పరిధిలోని 21,650 కుటుంబాలను 214 ఎన్యూమరేషన్ బ బ్లాకులుగా ఏర్పాటు చేసి 181 మంది ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహించారు. 19 మంది సూపర్ వైజర్ల పర్యవేక్షణలో జరిగిన సర్వే పత్రాలను 7 పెట్టెలలో భద్రపరచి రెండేసి తాళాలు వేశారు. సర్వే డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబూ డిఎల్పిఓ రాఘవరావు, ఎంపీఓ మాతంగి రమేష్ లు పర్యవేక్షించారు. జాగ్రత్తగా చేయాలని కోరారు. ప్రస్తుతానికి 5 సిస్టంలపై ఎంట్రి పనులు జరుగుతున్నాయని త్వరలో మరిన్ని సిస్టంలు వస్తాయని వారన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సును వెనకకు తీయడంతో వ్యక్తి తీవ్ర గాయాల పాలు




మిర్యాలగూడ నవంబర్ 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ ఆర్టిసి బస్ స్టాండ్ లో శుక్రవారం సాయంత్రం ప్రయాణికుడి కాళ్ల మీదుగా పోవడంతో నుజ్జు నుజ్జయ్యాయి. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని నీటిసరఫరా విభాగంలో పనిచేస్తున్న ఉబ్బపల్లి నాగేందర్ బస్సెక్కేందుకు ప్రయత్నిస్తుండగా డ్రైవర్ వెనుకకు తీస్తుండగా ముందు టైర్ కింద నాగేందర్ పడి పోవడంతో మోకాలి వరకు ఒక కాలు, మరొక పాదం పూర్తిగా నుజ్జు నుజ్జయ్యింది. భయపడ్డ డ్రైవర్, కండక్టర్ పరారయ్యారు. టూ టౌన్ పోలీస్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ మున్సిపల్ కార్మికుడిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి నల్లగొండ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఏపీ ఫైబర్ చైర్మన్ విశాఖ పర్యటన

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్ విశాఖలో సుడిగాలి పర్యటన చేశారు ఏ పి ఫ్ సి ఎల్ చైర్మన్ గా తొలిసారి విశాఖ వచ్చిన జీవి రెడ్డి ఫైబర్ నెట్ వర్క్ ఆపరేషన్స్ సెంటర్ ని పరిశీలించారు ఆంధ్ర యూనివర్సిటీ లో ఉన్న ఏపీ ఫైబర్ నెట్ కార్యాల యాన్నిపరిశీలించి ఫైబర్ నెట్ ఉద్యోగులతో కాసేపు ముచ్చటించారు ఏపీ ఫైబర్ నెట్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీ ఫైబర్ నెట్ లో బాక్సుల కొరత ఉందని త్వరలో ఆపరేటర్లకు ఫైబర్ నెట్ బాక్సులు అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ఏపీ ఫైబర్ నెట్ కు సంబంధించి ఆపరేటర్లు ఎలాంటి భయాందోళనలు పెట్టుకోవద్దని త్వరలోనే ఏపీ ఫైబర్ నెట్ నెట్ వర్క్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు

## ఆగని దందా.. పాల కల్తీతో క్యాన్సర్ ముప్పు.

### - కెమికల్స్ తో కృత్రిమ పాలు తయారు చేస్తున్న అక్రమార్కులు

### - చిక్కదనం,ఎక్కువ రోజులు నిల్వ కోసం యూరియా వాడకం



కల్వకుర్తి నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలు దాదాపుగా కల్తీ పాలు అని తేలింది.భారతదేశం లో విక్రయించే పాలలో 68.7 శాతం కల్తీ జరుగుతుంది.వీటిని వాడటం వలన డబ్ల్యూహెచ్ఓ 2025 నాటికీ 87 శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది.ఈ కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం కాయం కేవలం సిటీ లలోనే కాదు ప్రతి పల్లెటూరు లలో ఈ కల్తీ పాల వ్యాపారం జోరుగా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా, పెట్రోలియమ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు.అక్రమ సంపాదన ధ్యేయంగా కొనసాగిస్తున్నారు. తనిఖీ చేసిన అధికారులకు కొంత సొమ్ము ముట్ట చెప్పడంతో అధికారులు మౌనం వహిస్తున్నారు. అధికారులె కాదు సామాన్యులు కూడా వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది.అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు. ఆవులు ఉన్నాయి ఎన్ని పాలు ఉత్పత్తి అవుతున్నాయి ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.




## నిరంతరాయంగా సాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

### - ముఖ్యఅతిథిగా ఆమనగల్ ఎస్ఐ వెంకటేష్ హాజరు

కల్వకుర్తి నవంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాల్గవ రోజు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సందర్శించినఆమనగల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య సేవలు అభినందనీయం అని,గ్రామీణ ప్రాంత ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆమనగల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య సేవలను అందరు వినియోగించుకోవాలనికోరారు అదే విధంగా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి ఎస్ఐ వెంకటేశ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూఆమనగల్ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఇంకా ఐదు రోజుల పాటుఈ నెల నవంబర్ 27 బుధవారం వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుందని నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలోనాల్గవ రోజు సాయంత్రానికి దాదాపు 600 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా 320 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని 20 మందికి పైగా పేషంట్లు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఐదు రోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎస్ఐ వెంకటేష్ తో పాటు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,జైపాల్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్,కొండల్ రెడ్డి, గొడుగు మల్లయ్య,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,రఘ, మల్లేష్,యాదయ్య, శేఖర్,శ్రీపతి,కాకి శివ,శ్రీను,మహేష్, కళ్యాణ్,బాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యం

### - విశ్రాంత హైకోర్టు జడ్జి శివ శంకర్రావు వెల్లడి

ఎల్బీనగర్,22 నవంబర్ :విశ్వహిందూ పరిషత్ విధి ప్రోకస్ట (లీగల్ సెల్) మరియు రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ప్రజాస్వామ్యంలో న్యాయవాదుల పాత్ర" సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ బి.శివ శంకర్ రావు , స్పీకర్ గా రిటైర్డ్ ప్రొఫెసర్ హిందూ కాలేజ్ హర్యానా డాక్టర్ సురేందర్ కుమార్ జాయిన్ , అతిధిగా బి. శివ ప్రసాద్ , బార్ కౌన్సిల్ మెంబర్ గోకుల్ రామారావు, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, సెక్రటరీ గులగారి కృష్ణ లు పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర జాతీయ అధికర ప్రతినిధి రావినుతల శశిధర్, విధి ప్రకోస్ట లీగల్ సెల్ ప్రాంత కన్వీనర్ టి. జస్వంత్, ప్రాంత కో కన్వీనర్ వనం శ్రీకాంత్, పల్ల రాధికా శర్మ, వట్టికూటి అంజయ్య గౌడ్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులు శ్రీనాథ్, డైరెక్టర్ బాచి రెడ్డి సాయి రెడ్డి, రంగ ప్రవీణ్ కుమార్, కుమార్, అరవింద్ రెడ్డి, పరమేశ్వర్, శ్రీకర్, నాగేశ్వర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి పై విచారణ చేపట్టాలని కోరుతూ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ గారు

### కార్యక్రమంలో కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలతో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్ర యూనివర్సిటీ మాజీ బీసీ ప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ గారు రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలతో విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి పై తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన అనేక విషయాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఆంధ్ర యూనివర్సిటీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యాలయం గా తయారుచేసిన ఘనత అప్పటి వీసి ప్రసాదరెడ్డి గొప్ప తనం అని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థి ఎన్నిక నుంచి, ఎల్లెక్షన్ జరిగేంత వరకు కీలక పాత్ర పోషించిన విషయాన్ని మంత్రి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి , విద్యా వ్యవస్థ కు రాజకీయ రంగు పులిమిన ఇలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ రామ్మోహన నాయుడు , ఈస్ట్ ఎమ్మెల్యే శ్రీ రామకృష్ణ బాబు , వెస్ట్ ఎమ్మెల్యే శ్రీ గణబాబు పాల్గొన్నారు...